## నెల్లూరు ముచ్చట్లు

(5-వ పేజీ తరువాయి)

### సూళ్ళూరుపేట

కొబ్బరికాయలు: దినిపాపనాము క్రియలు కలిగించలేదు. బ్లాక్ మార్కెట్టులో వీశ 1 కి 5-8-0 లు మొదలు, 8-0-0 ల వరకు రాత్రిపూట దొంగతనంగా మహా క్రయవిక్రయం కొనసాగుతున్నది. వస్తువు నష్టములేకుండా కంట్రోలు పెట్టడంవల్ల ఎంత అనర్థమో చూడండి.

వేరుశనగనూనె: ఇప్పుడు వేరుశనగనూనె లేకుండా పేదమొదలు పెద్దవరకు కొంపలు సాగడం లేదు. అటువంటి యీ వేరుశనగనూనెకు పదేదాని వర్ణనాతీతము మిఠాయినూనె అనే పేరుతో - ఆవరకు శనగనూనెకొరతవుంది అంటే తెలుసుకుంటారు. మిఠాయినూనెలో ఒకవీశ శనగలోని, మిఠాయినూనె క్రింద విక్రయింపబడుతున్న దన్నమాట నాతామ్రమున్సిపాలిటీవద్ద పట్టుకున్న 590 డబ్బాలనూనె ఇంకా స్టోరులకు యివ్వలేదు. కారణం అధికారులఅలసత్వం ప్రజలుచేరాక అధికారులకేంతెలును. ప్రకాశం పంతులుగారి అధిక్యాన తీర్మానప్రవత్తి నెల్లూరు వీధుల్లో ఎంతప్రధానంగా చలామణి చెయ్యుచున్నదో. యీ సూళ్ళూరుపేట ప్రవృత్తిగూడా అంత ప్రధానమయ్యేట్లుగ ఏర్పడ్డది. నాతాటిన్ని లు చిక్కినతర్వాత ఇక పూర్లోవున్న దొంగలబ్బులన్ని లారీలమీదికెక్కి తలా ఒకదిక్కు చెదిరిపోయినవి.

ఫిర్కా కాంగ్రెస్ కమిటీగాని, జిల్లా కాంగ్రెసు కమిటీ హనుమంతరాయ కార్యదర్శి గాని, యీ వర్తక వ్యవహారాల్లో కొంచెం శ్రద్ధయిచ్చినంతే బాగుంటుంది.

### కష్టాలు

"పొద్దుననేలేచి పొయిరాజవలెనన్న
అగ్నిహోత్రము కష్టమంతు పీడ్పు"

కష్టమన్నా ఒకగ్గిపెట్టెకూడ సమస్య అయిపోయింది. 0-0-0 లకు దొరికే అగ్గిపెట్టె అసలే రావడంలేదు దాని స్థానంలో 0-13-0 దాకా పెట్టవలసి వస్తున్నది. ఈప్రశ్న ప్రకాశంపంతులు గారి అధిక్యాన మంత్రిత్వాన్ని కనిపెట్టుకొనియున్నదో లేక పార్లమెంటరీ సెక్రటరీగారి జేబుకోసరం కనిపెట్టుకొనియున్నదో, మాకర్థంకావడంలేదు.

అధికార్ల అలసత్వం మరీ ప్రబలిపోతున్నది మహాశయా!

"జారచోర వివాదేన
యజమానస్సుఖీభవ" అన్నట్లు.
"కాంగ్రెస్‌కాంగ్రెస్ వివాదేన
అధికార్లస్సుఖీభవ"గా వున్నది.

### కోతులు

గ్రామోరుపుల్లో చేరిన కాయగూరలు - ఫలాదులు, ఆహారపదార్థాలు పెంకుటిండ్లు, విధ్వంసకులైన కోతులబాధ విపరీతంగావుంది టవునులో.

మన హనుమారెడ్డిగారున్నారులే ప్రకాశంపంతుల ప్రభుత్వంలో మనకేంభయం! అనే ధీమావంతో కాటేలు స్వేచ్ఛగా విరవిహారం చేస్తున్నవి నేటి అధికారుల (నాలా అధికారులగూడా లేరనే)లంచాలమాపిరి కమీషనరుగారు అనుగ్రహించి యీకోతిమూకను పట్టించి, వెలిగొండలమీదకు పంపిస్తే నెల్లూరుకు మహోపకారంచేసినట్లు.

### ఫౌంటేన్ పెన్

గత 7 తేది సా॥ 5 గంటలకు నాచేతికెవరో నెల్లూరు పెద్దపోస్టాఫీసువద్ద ఫౌంటేన్ పెన్ యిచ్చి మరచిపోయారు వచ్చి తీసుకపొమ్మని నాస్త్రమోపూరులో వి. దేవదానం తెలుపుతున్నారు. బ్యాంకుల్లో, పోస్టాఫీసుల్లో యివి తరచు జరుగుచుండేవే. అక్కడ పబ్లిక్కు పెన్, సిరాబుడ్డులు పెట్టే మర్యాద పూర్వకాలానవుండింది. ఇప్పుడు నాగరికత ముదిరి అవద్ధతి మానుకున్నారు.

### హరిజనబాలిక హాస్టల్

నెల్లూరుజిల్లాలోని హరిజనబాలికల హాస్టలు భవననిర్మాణానికిగాను కార్యదర్శి అన్నపూర్ణమ్మగారి కృషికి మనమంతా కృతజ్ఞత తెలుపాల్సివున్నది. ఇప్పటివరకు రు 806 లు విరాళాలు వసూలుచేశారు. రు 1480 లు వాగ్దానాలిచ్చియున్నారు. ఇదెక్కడి కొస్తుంది యీరోజుల్లో-చేతనైనంత యివ్వండయ్యా పుణ్యాత్ములు.

## కాంగ్రెస్ ప్రచారము

నెల్లూరుజిల్లా కాంగ్రెసుసంఘ ప్రచారకార్యదర్శి రావిపాటి మహానందంగారు యీనెల 25 మొదలు 1 తేదివరకు కందుకూరు, కనిగిరి తాలూకాల్లో సంచరిస్తారు.

| | |
|---|---|
| 25 చెంచనాగారం. | 29 కనిగిరి (పబ్లికుసభ) |
| 26 గుర్రాల. | 30 పెదగోగులపల్లి. |
| 27 పలుకూరు. | 31 చింతకూరు. |
| 28 దాసగూడూరు. | 1 పొట్లగూడూరు. |

ఆయాఫిర్కా రైతుమహాసభలలో వారు వుపన్యసిస్తారు.

* * *

ఆనుమసముద్రంపేట మునసబుచేతికి సెంసర్ షిప్పుతో ఒక మాజీవలంటరు అంకితమౌచున్నదని అర్. డి. ఓ గారు పట్టుకున్నారని తెలుస్తున్నది.

* * *

పుత్తూరబంకం పేస్కా-దవిప్లేం అవతలికై, కంద

## సంపాదకలేఖ

### బంజరుభూముల హక్కులు

అయ్యా!

రైతు హితుడా!

ప్రస్తుతము సర్కారువారు బంజరుభూములు గ్రామసత్రములు, చేసినవాని తమతోటిన గ్రామోద్యోగుల మిత్రులకో బంధువులకో, సమయంజూచి తగిలెట్టుకున్నారు. ఇట్లా కొన్నిరోజులు గడవగానే గ్రామములోని భూజాగాలు పొరంబోకునేలలా పర్మిట్లిచ్చులకు ఒకగౌరవోద్యోగిని నియమించారు. ఆయన మూడుచిట్టాలలో ఆసాములు వ్రాయలేక తంటాలుపడుతున్నారని దర్శావార్త.

"కలిసెలు పండినవి, కాలంపారైనవి."

అన్ని గ్రామోద్యోగులకు, యితరులకు సంతృప్తిని ఇస్తూయున్నవి.

ఇదిగాక కొంతమంది రహస్య కార్యాధికంగా గ్రామాల్లోకెంతవం యీలాంటివాటికి దరఖాస్తులు పెట్టడం బహా కొన్ని దఖ్ఖలు ఇచ్చిపెట్టి ఆనేరుని చేయించుకోడం ఇంకగానే విక్రయించడం. యిట్టివన్నీలు వేనవేలు జరుగుతూయున్నవి. దీని తో వ్యవహారములు జరుగుచున్నవి.

కావున గ్రామములలో యిల్లూగాని, భూమిగాని, యుండువారికి క్రొత్తగ యుండినాగాని, భూములు అదనముగా సర్కారువారు యివ్వదగినవారు భూములను యివ్వబడిన హక్కు హరిజనులు - భూములు గ్రామనత్తాలు విస్తారంగా వంటాలకే చెందేటట్లుగ చూడవలయును. మరియు నిర్ణీతమైన సందర్భములలో సర్కారువారు చేయ్యాకానేటట్లు చేయవలయునని ప్రార్థించుచున్నాను.

—యం. రాఘవరావు,
రామకుప్పం.




రుచికరమైన తాజా
కూరగాయలను,
రసవంతమైన
ఫలాదులను పైరు
చేయుటకై

...మీ తోట భూములకు
లవణసారములు కూడా
అవుసరము

లవణసార లోపములనుతీర్చి భూమిని యథాస్థితికి తెచ్చిననేగాని మీతోటలు వృద్ధిపొందవు! డి. సి. ఎమ్. సూపర్ ఫాస్‌ఫేటు లవణసార లోపములనుతీర్చి సరియైన వేరు నిర్మాణమునకూ ఆకుల సముదాయాభివృద్ధికీ "టానిక్" వలె తోడ్పడుతుంది. అన్నిరకాల తోట భూములలో వేయుటకు సహాయమైన డి. సి. ఎమ్. ఫాస్‌ఫేటు చక్కని పెరుగుదలగల కూరగాయలనూ పుష్టికరమైన ఫలములనూ ఉత్పత్తిచేయుటానికి మహాసహాయకారి.

డి. సి. ఎమ్. సూపర్ ఫాస్‌ఫేటు అపరాలు వరి, తేయాకు, కాఫీ, పొగాకు, రబ్బరు, చెరకు, ఆలుగడ్డలు, పశుగ్రాసము, దుంపపైరులవంటిచేభూములకు ముఖ్యముగా సహాయమైనది.

మీ భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి

డిసిఎమ్

సూపరు ఫాస్ఫేటు

సూపర్ ఫాస్‌ఫేటు ఉపయోగాలగురించీ ధరలగురించీ విపులంగా తెలియడానికి

ఈక్రింది అడ్రసుకు వ్రాయుడు:

డి. సి. ఎమ్. కెమికల్ వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211 నజాఫ్‌గఢ్‌ రోడ్డు ఢిల్లీ

